# నే జూచినానె బ్రహ్మము నాలో

నే జూచినానె బ్రహ్మము నాలో
నే జూచినానె సద్గురు నాలో
నే జూచునానె!
నే జూచినానమ్మ
నెలతరో తారక
రాజయోగమునందు
రంజిలు నాగురుని ||నేజూ||

కన్నుల నడుమాను
సన్నందిడ్డినా
తిన్నాగ వెలిగేటి
పున్నమ చంద్రుని ||నేజూ||

ఫాలభాగమునందు
నీలజ్యోతుల నడుమ
ఓలలాడుచున్న
వరలింగమూర్తిని ||నేజూ||

చూపుల లోపల
పాపల నాడుమను
వ్యాపించి వెలిగెటి
ఆ పరంజ్యోతిని ||నేజూ||

చక్షురాగ్రమునందు
పశ్చిమ వీధిని
నిక్షేపమైవెలుగు
సాక్షీభూతిని నాలో ||నేజూ||

చందమామకు నడుమ

కుండలా కృతియని

ఆనందముగ నేడు

హరి పోతులూరయ్య ||నేజు||